ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేస్తా

ఓట్లేసి దీవించిన ప్రజలకు కృతజ్ఞతలు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

తెలంగాణ భవన్‌లో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 9 : కూకట్‌పల్లి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం బీఆర్ఎస్ భవన్‌లో జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ. అందరి సహకారంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులకు ప్రజలంతా ఆశీర్వదించి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించారని, ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ మరింతగా సేవచేస్తానని తెలిపారు. పదేండ్ల కాలంగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా అభివృద్ధి చేశారని కొనియాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి , సంక్షేమ పథకాలతో ప్రజలకు మెరుగైన సేవలందించాలని కోరారు. వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన కూకట్‌పల్లి ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

శనివారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం ముందు తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మాధవరం కృష్ణారావు

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ విలేజ్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్‌గౌడ్, కేపీ విశాల్‌గౌడ్, పార్టీ శ్రేణులు

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9 : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం కుత్బుల్లాపూర్ విలేజ్‌లో యువ నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు కేపీ విశాల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్ హాజరై కేక్ కట్‌చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అల్లాబిక్ష, బిజిలి కృష్ణ, గరిగే రమేశ్, మహ్మద్ పాషా, బాబుమియా, ఎండి ఖాన్, గౌస్, జంగయ్య గౌడ్, జాకీర్, నారాయణ, మాద రమేశ్, శంకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

● నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బస్టాప్ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద పార్టీ రాష్ట్ర నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను..కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, వంశీ, అనంతయ్య, కేఎస్ఆర్‌టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో..



కేపీహెచ్‌బీ కాలనీలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నేతలు బండి రమేశ్, శేరి సతీశ్ రెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 9 : కేపీహెచ్‌బీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టెంపుల్ బస్టాప్‌లో జరిగిన ఈ వేడుకల్లో నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేశ్ హాజరుకాగా 1000 మంది పారిశుధ్య కార్మికులు, పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్‌చేసి.. పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు జి.వెంకటేశ్వర్‌రావు, పుష్పా రెడ్డి, అరవింద్‌రెడ్డి, కరుణాకర్ నాయుడు, గాలిబాలాజీ, రాజేశ్, ప్రవీణ్, అప్పారావు, రంగస్వామి, రేష్మా, నాగమణి, గోపాల్‌రెడ్డి, రఘు, వేణు, శేఖర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

● కూకట్‌పల్లిలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నేతలు జిట్టా సునీల్‌కుమార్, గూడెపు నాగరాజు, రాహుల్ సింగ్, సుశీల్, శ్రీకాంత్ తదితరులున్నారు.

ఎమ్మెల్యేకు అభినందనలు

కూకట్‌పల్లి ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాధవరం కృష్ణారావుకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వీకర్ సెక్షన్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు దండు యాదగిరి, యువజన విభాగం నాయకుడు దండు సాయికిరణ్ , తదితరులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన యువకుడు

దుండిగల్, డిసెంబర్ 9 : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన పలువురు ప్రజలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు శని వారం శంభీపూర్‌లో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రేపు శివపార్వతుల కల్యాణం

దుండిగల్, డిసెంబర్ 9 : కార్తీకమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని ఈ నెల 11న సూరారంలోని శివాలయనగర్ శివాహిల్స్‌లోని ఉమామహేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణమహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త, బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం నాలుగుగంటల నుంచే స్వామివారికి అభిషేకాలు నిర్వహించనున్నామన్నారు. అనంతరం 10 గంటలకు స్వామివార్ల కల్యాణవేడుకలు జరుపుతామన్నారు, మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపను పొందాలన్నారు.

అభినందనీయం..

బాలానగర్, డిసెంబర్ 9 : జాతీయ యోగాసన చాంపియన్‌షిప్‌లో సౌత్ జోన్‌లో పోటీపడి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న శ్రీకృష్ణను బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అభినందించారు. శనివారం నవజీవన్‌నగర్ నివాసి హెచ్ఏఎల్ సెకండరీ స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న శ్రీకృష్ణ సీబీఎస్ఈ తరపున ఘజియాబాద్‌లో నిర్వహించిన జాతీయయోగాసన చాంపియన్‌షిప్ పోటీలో పాల్గొని పతకం సాధించడం పట్ల ఆయన శాలువా కప్పి శ్రీకృష్ణను అభినందించారు.కార్యక్రమంలో సూర్యప్రకాశ్, రజనీకుమార్, భారతి, సులోచనరెడ్డి, కవిత, అరుణ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, రాజ్‌కుమార్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా కేంద్రంలో మహిళలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహాబేగం

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

అల్లాపూర్,డిసెంబర్9: మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తూ..ఉపాధి పొందుతూ నలుగురికి ఉపాధికల్పించే విధంగా ఎదగాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఖార్దుస్వచ్ఛందసంస్థ నిర్వహిస్తున్న ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తయిన మహిళలకు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

జగద్గిరిగుట్ట, డిసెంబర్ 9: కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జగద్గిరిగుట్టలో శనివారం ఘనంగా జరిగాయి. మాజీ కౌన్సిలర్ వరమ్మ , ఐఎన్‌టీయూసీ నాయకుడు ఐలయ్య నేతృత్వంలో కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో నేతలు యాదగిరి, తిరుపతమ్మ, ధనమ్మ,ప్రశాంత్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వళన చేసి వేడుకలను ప్రారంభిస్తున్న పాఠశాల చైర్మన్ జమలారెడ్డి , తదితరులు

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

ఘనంగా కెన్నెడీ ది గ్లోబల్‌స్కూల్ వార్షికోత్సవం

దుండిగల్,డిసెంబర్9 : నిజాంపేట్, బాచుపల్లిలోని కెన్నడి ది గ్లోబల్ హై స్కూల్‌లో శనివారం రాత్రి 19వ వార్షిక వేడుకలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. పాఠశాల చైర్మన్ జమలారెడ్డి ముఖ్యఅ తిథిగా హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి మాట్లాడారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కెన్నెడీ రెసిడెన్షిల్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.సుబ్బా రెడ్డి, డైరెక్టర్, బి.సుధాకర్‌రావు, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మిభట్‌తో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.